

8 లో

## పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం


# మనం
కృష్ణా / గుంటూరు
ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు
సోమవారం | 7 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 10






# ఎఫ్ఆర్ఎస్‌లో.. ఇంత మతలబా?

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ, శానిటేషన్ కాంట్రాక్ట్ సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అటెండెన్స్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎఫ్ఆర్ఎస్లో నమోదవుతున్న హాజరు, క్షేత్రస్థాయిలో వాస్తవంగా విధులకు హాజరవుతున్న సిబ్బంది సంఖ్య మధ్య వ్యత్యాసం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సెక్యూరిటీ, శానిటేషన్ విభాగాల్లో మూడు షిఫ్టుల్లో కలిపి సుమారు 700 మంది పనిచేయాల్సి ఉన్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం అందులో సగం మంది కూడా కనిపించడం లేదని ఆసుపత్రి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి షిఫ్టుల్లో వాస్తవంగా ఎంతమంది విధులకు హాజరవుతున్నారు? ఎఫ్ఆర్ఎస్లో ఎంతమంది హాజరు నమోదవుతోంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిగితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు. కాంట్రాక్ట్ సిబ్బంది సంఖ్యను కాగితాల్లో ఎక్కువగా చూపించి, అందుకు అనుగుణంగా ప్రభుత్వ బిల్లులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక రికార్డులు, బిల్లులు, ఎఫ్ఆర్ఎస్ డేటా, షిఫ్ట్వారీ హాజరు వివరాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ఎఫ్ఆర్ఎస్లో ఫేస్ రికగ్నిషన్ ద్వారా హాజరు నమోదవుతున్నప్పుడు..

-గుంటూరు,అమరావతి(మనం ప్రత్యేక ప్రతినిధి)



5 లో

హాజరు ఒకలా.. గ్రౌండ్‌లో సిబ్బంది మరోలా!

అటెండెన్స్‌లో అసలు ఆట ఎవరిది?

కాంట్రాక్ట్ ఉద్యోగి చుట్టూ అనుమానాల ముసురు



## పవిత్ర సంఘంలో ఇంటర్ క్లబ్ రోలర్ స్కేటింగ్ స్పీడ్ ఛాంపియన్ షిప్

ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య

వివరాలు లోపల పేజీలో...

# 'నేచురలింగ్'

## ముసాఫిర్బల్ ఆధ్వర్యంలో నేచర్లింక్ స్టోర్ ప్రారంభం



5 లో

## కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఒకరికి స్వల్ప గాయాలు... మరో వ్యక్తి మృతి



**కంచికచర్ల, సెప్టెంబర్ 6(మనంన్యూస్):** కంచికచర్ల మండలం కీసర గ్రామంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ గుణదలకు చెందిన దాసరి అనిల్ బైక్ పై వెళుతుండగా కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న కీసరకు చెందిన పత్తిపాటి నరేష్ కు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో టోల్ సిబ్బంది. క్షతగాత్రుడిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పూల అలంకారంలో దర్శనమిచ్చిన ముత్యాలమ్మ అమ్మవారు



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్:** శ్రావణ మాస ఆదివారం సందర్భంగా పట్టణంలోని ముత్యాలమ్మ అమ్మవారు పూల అలంకారంలో దర్శనమిచ్చారు. జగ్గయ్యపేట శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి వీధిలో వెలసిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి లోక కళ్యాణం కోసం శ్రావణమాస 4 వ ఆదివారం సందర్భంగా సుగంధ భరిత వివిధ రంగుల పుష్పాలతో అమ్మవారిని గర్భ గుడిలో నయన మనోహరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థాన కమిటీ గౌరవ సలహాదారులు యర్రా శ్రీనివాసరావు ప్రెసిడెంట్ అప్పన మణికుమార్ వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్ సెక్రటరీ కొత్తా రమేష్ కుమార్ జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ల సురేష్ ట్రెజరర్ అప్పన వెంకట పిచ్చయ్య మరియు కమిటీ సభ్యులు చేడే వెంకట శ్రీరంగం దేవరశెట్టి నాగ ప్రసాద్ తునికి పాటి నాగ మల్లేశ్వరా చారి ఆరేపల్లి వెంకటేశ్వర్లు. ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.అలంకరణదేవస్థాన కుమ్మరి శాలివాహన వంశస్థులు నిర్వహించారు.

## రైతుల ప్రయోజనం కోసం మున్నేరు కాలువ పూడికతీత పనులు పూర్తి

**నందిగామ,సెప్టెంబర్6(మనం న్యూస్):** ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు చేపట్టిన మున్నేరు కాలువ పూడికతీత పనులు విజయవంతంగా పూర్తయ్యాయి.పనులు పూర్తైన సందర్భంగా ఆదివారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నందిగామ పిఏసీఎస్ చైర్మన్ కొట్టె. హరికష్ణ (బద్రి) తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కష్ణ గారు కాలువను ప్రారంభించారు. కాలువలో నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న పూడికను తొలగించడంతో నీటి ప్రవాహం మెరుగుపడి, మున్నేరు నీటిపై ఆధారపడి వరిపంట సాగు చేస్తున్న రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. సాగునీరు సక్రమంగా అందేలా కాలువను అందుబాటులోకి తీసుకురావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి, ఎమ్మెల్యే సొంత నిధులతో మున్నేరు కాలువ పూడికతీత పనులను చేపట్టి పూర్తి చేయించిన ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి రైతుల తరఫున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని నందిగామ పిఏసీఎస్ చైర్మన్ కొట్టె. హరికష్ణ (బద్రి) తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కష్ణ,లస్కర్ బండారు. మోహన్ రావు,తాటి బాబు , తాటి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రామకష్ణ, కొనగల ఏడుకొండలు, గ్రామ రైతులు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## వైశ్య ఫెడరేషన్ జగ్గయ్యపేట పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయదినోత్సవము



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీ న జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం రాత్రి నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జగ్గయ్యపేట పట్టణ ప్రముఖ ఆర్యవైశ్య ఉపాధ్యాయులైన జే ఆర్ సి కాలేజీ ప్రిన్సిపాల్ కొల్లా రమేష్ , జగ్గయ్యపేట జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్ మాస్టర్ పారేపల్లి నాగేశ్వరరావు , హైస్కూల్ మాస్టారు శేషగిరిరావు , అమ్మాణి కాలేజీ ప్రిన్సిపాల్ పగిడిమర్రి సుధీర్ , హైస్కూల్ టీచర్ రమాదేవి లను ఘనంగా సత్కరించారు. తొలుత సన్మాన గ్రహీతలకు వాసవి దేవాలయ అర్చకులు వేద ఆశీర్వచనాన్ని అందించారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించి చిరుకానుక యివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు దినోత్సవం విశిష్టత గురించి ,సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి చాలా మందికి ఉపయోగపడే విషయాల చాలా చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐవియఫ్ అడిషనల్ ట్రెజరర్ చక్కా సూర్యప్రకాష్ గుప్తా (నాని), ఐవియఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ పేరూరి వెంకట లక్ష్మీనరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా ట్రెజరర్ పెనుగొండ రామక్రిష్ణ ,జిల్లా యూత్ ట్రెజరర్ చౌట రమేష్ ,జిల్లా జాయింట్ సెక్రటరీ కంభంపాటి రవి కుమార్ ,పట్టణ గౌరవ సలహాదారులు మారం శ్రీనివాసరావు ,సెక్రటరీ రాయపూడి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కుంచపర్తి క్రిష్ణా రావు, లాయర్ రాయపూడి శ్రీనివాసరావు, జిల్లా ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ వాసా నాగమణి, పట్టణ సెక్రెటరీ రాయపూడి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో తాగునీటి సమస్యపై మహిళల ఆందోళన

- **తాగు నీటిని సైతం ఇవ్వలేని దుస్థితిలో అధికార పక్షం ఉందని వైయస్సార్ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ధ్వజం**
- **జగ్గయ్యపేట లో 'గడపగడపకు ప్రజా పోరుబాట'లో ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్న ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్:** పట్టణంలోని 13వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గడప గడప కు ప్రజా పోరు బాట సందర్భంగా 13వ వార్డులో తాగునీటి సమస్యతో తాము పడుతున్న ఇబ్బందులను మహిళలు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావుకు వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని దుస్థితిలో అధికార పక్షం ఉందని విమర్శించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడే లక్ష్యంతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన'గడపగడపకు ప్రజా పోరుబాట' కార్యక్రమం ఆదివారం ఉదయం జగ్గయ్యపేట పట్టణంలో మీ 13వ వార్డులోఘనంగా ప్రారంభమైంది. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డులో శ్రీ మహాలక్ష్మి వెండి దేవాలయం వద్ద పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమై, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్,



తాగునీటి సమస్యలపై ప్రజలు తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 13వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ బిందెలతో తమ ఇబ్బందులను తన్నీరు నాగేశ్వరరావు కి చూపిస్తూ తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను వివరించారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమని, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు, ప్రతి వార్డులో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తుందని తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, 13వ వార్డు అధ్యక్షులు ఆటిపాముల వెంకన్న, 22వ వార్డు అధ్యక్షులు షేక్ జుబేర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయ ప్రారంభోత్సవంలో తంగిరాల సౌమ్య

**▶▶ కేశినేని శివనాథ్ చిన్ని, గద్దె అనురాధ గార్లు, ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్6(మనం న్యూస్)** : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత విస్తృతంగా కొనసాగించేందుకు వేదికగా నిలవనుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని వినియోగించుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ టర్మ్ ప్లాన్ వ్యాపారంలో 60.7 శాతం వృద్ధి

**అమరావతి, సెప్టెంబర్ 6 మనం న్యూస్:** తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ టర్మ్ ప్లాన్ వ్యాపారం 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 60.7శాతం వృద్ధిని నమోదు చేసినట్లు సంస్థ వెల్లడించింది. 2026 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 6.56 లక్షల మందికి బీమా రక్షణ కల్పించినట్లు తెలిపింది. తెలంగాణలో సంస్థ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.11,708 కోట్లకు చేరిందని, మొత్తం సమ్ అస్యూర్డ్ రూ.1,52,016 కోట్లుగా నమోదైందని పేర్కొంది. గత ఏడేళ్లలో రాష్ట్రం లోని కస్టమర్లకు రూ.4,060కోట్ల విలువైన ప్రయోజనాలు అందించినట్లు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 11 సొంత బ్రాంచీలు, 3,934 భాగస్వామ్య బ్రాంచీలు, 3,372 మందిస్పెసిఫైడ్ పర్సన్స్, 6,172 మంది సలహాదారులతో సంస్థ విస్తృత నెట్వర్క్ ను కలిగి ఉందని వెల్లడించింది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ సేవలను వినియోగిస్తున్నట్లు సంస్థ తెలిపింది. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 99.3 శాతం క్లెయిమ్ పరిష్కార రేటును సాధించినట్లు పేర్కొంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ మాట్లాడుతూ తెలంగాణ మార్కెట్లో దీర్ఘకాలి క వృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని, సేవల విస్తరణపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

## విజయవాడలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా 'వ్యాపార సమ్మేళనం'




**▶▶ వ్యాపారస్తులకు చట్టపరమైన, ఆర్థిక వనరులపై అవగాహన కల్పించడమే లక్ష్యం**

**▶▶ విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో కలిసి సంయుక్త నిర్వహణ**


**గాంధీనగర్, సెప్టెంబర్ 6(మనం న్యూస్):** వ్యాపారస్తులకు అండగా నిలిచేందుకు వాసవి క్లబ్స్ అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని వాసవి క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్దా సూర్యప్రకాశరావు తెలిపారు. ఇందులో భాగంగానే 'వ్యాపార సమ్మేళనం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. వ్యాపారస్తులకు సౌలభ్యం కల్పించడం, చట్టపరమైన అంశాలు మరియు ఆర్థిక వనరుల విషయంలో బ్యాంకులు అందించే సహకారంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సమ్మేళనాన్ని తొలుత విజయవాడలో ఏర్పాటు చేశామని తెలిపారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారితో కలిసి ఏర్పాటు చేసిన ఈ వ్యాపార సమ్మేళనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మరియు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఛాంబర్ ఆవరణలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనంలో గౌరవ అతిథిగా పాల్గొన్న మాజీ అంతర్జాతీయ అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో ప్రవేశించే వారికి ఉన్న అవకాశాలు, ఆర్థిక పరమైన వెసులుబాట్లు మరియు ఏ విధమైన వ్యాపారం లాభదాయకంగా ఉంటుందనే అంశాలపై మార్గదర్శనం చేశామన్నారు. అలాగే ఇప్పటికే వ్యాపార రంగంలో ఉన్నవారు పోటీ వాతావరణంలో పెట్టుబడులకు తగిన లాభాలు రాబట్టడం ఎలా, ఆన్లైన్ వ్యాపార మెళుకువలు, బ్యాంకింగ్ సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు అనే వివిధ అంశాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. వివిధ రంగాల నిపుణులు, బ్యాంకు అధికారులను ఆహ్వానించి వారు అందించే సహకారం గురించి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస రావు మాట్లాడుతూ భవిష్యత్తులోనూ ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరిన్ని చేపడతామని చెప్పారు.పృథ్వి, నాగరాజు కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ప్రముఖ ఆడిటర్ ఎం. రామచంద్ర రావు అధ్యక్షత వహించిన ఈ సభలో.. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గడ్డం రవి కుమార్, వంకదారు వాసుదేవ రావు, హరిప్రసాద్, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** ఆదివారం సత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల లాగా ఈనెల కూడా ఉచిత బియ్యం పంపిణీ మరియు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. వల్లి బోయిన రామ్మూర్తి యశోదమ్మ ల జ్ఞాపకార్థం వారి మనవడు బాలాజీ లక్ష్మీ దంపతుల కుమారుడు దివిజేశ్వర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు మాట్లాడుతూ సూర్య దాతలు సహకారంతో ఇలా ప్రతినెల బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం కొంత మా కుటుంబానికి సరుకులు ఉపయోగపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. వికలాంగులు దాతల సహకారంతో బియ్యం పంపిణీ కార్యక్రమం మరియు చింతపండు పంచదార కందిపప్పు, ఉప్పు, కారం కలిపి గింజలు ఆయిల్ ప్యాకెట్లు ఇలా నిత్యవసర సరుకులు 10 మంది వికలాంగులకు పంపిణీ కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని రామిరెడ్డి కోటి సూర్యం తెలియజేశారు.

## ఎన్నికలకు ఓటర్ల జాబితాలు తయారు చేయు నిమిత్తం శిక్షణా కార్యక్రమం



**నందిగామ, సెప్టెంబర్6(మనం న్యూస్):** ఆదివారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి యస్ హెచ్ వి యం.ప్రసాదరావు ఎంపిటీసీ/జెడ్పిటీసీ 2026 ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలు తయారుచేయు నిమిత్తం హానరబుల్ పిఆర్ కమీషనర్ సర్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమంకు మండల పరిషత్ కార్యాలయము నందు హాజరు కావడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక

**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపము నందు చార్టెడ్ అకౌంట్ జవ్వాజి నవీన్ వివాహ కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మరియు పార్టీ నాయకులతో కలసి వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చప్పిడి వెంకటకృష్ణ కుమార్తె చిన్నారి పూజ అన్నప్రాసన కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని చిన్నారిని అక్షింతలు



వేసి ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం



**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** ఆదివారం కె.వి.ఆర్ కాలేజీలో నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ముఖ్యమైన జబ్బులు చర్మ వ్యాధిగ్రస్తులకు మరియు మానసిక రోగులకు ఇతర జబ్బులకు ఉచితంగా పరీక్షలు చేసి వాటికి సంబంధించిన మందులు ఉచితంగానే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో నిమ్రా హాస్పిటల్ సౌజన్య తో జరిపిన ఉచితంగా రోగులకు చికిత్స చేయటమే కాకుండా ఫ్రీగా మందులు ఇవ్వటం చాలా సంతోషమని ముఖ్య అతిథిగా వచ్చిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు మరియు కాలేజీ వైస్ చైర్మన్ గుప్తా నిమ్రా హాస్పటల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన ముఖ్యమైన డాక్టర్స్ శైలజ, ప్రత్యూష, ఆస్మా మరియు డాక్టర్ జయ కృష్ణ నందిగామ సాధన నర్స్ ట్రైనింగ్ చైర్మన్ రాజు మరియు కాలేజీ మెంబర్ ప్రసాద్ మరియు పిడి వాసిరెడ్డి నాగేశ్వరావు పాల్గొన్నారు, నిమ్రా కాలేజీ హాస్పిటల్ చైర్మన్ సాకీబ్ రసూల్ ఖాన్ మరియు డైరెక్టర్ డాక్టర్ శంకర్రావు ఆధ్వర్యంలో నలుపుబడిన ఈ క్యాంపులో మరకొందరు మిగతా డాక్టర్స్ మరియు మిగతా వైద్య సిబ్బంది మెడికల్ స్టాప్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఈఉచిత మెడికల్ క్యాంపు జరగబడినది.

# దేవుడి భక్తి పేరుతో రాజకీయమా?

**▶▶ నరసింహారావు పాలెం**

**గ్రామంలో ప్రజలు భయం భయం**

**వీరులపాడు, సెప్టెంబర్ 06, మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం నరసరావుపాలెం గ్రామంలో వినాయక చవితి దేవీ నవరాత్రులు ప్రారంభమయ్యాయి అంటేనే, ఆ గ్రామ ప్రజలు భయం నీడలో జీవించే పరిస్థితి గతంలో నరసరావు పాలెం గ్రామంలో దేవి నవరాత్రుల, విగ్రహం ఏర్పాటు విషయంలో వీరు వర్గాల మధ్య చిన్న, వివాదంగా మారి ఘర్షణలకు నివారించడానికి గ్రామంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక వర్గం దేవి నవరాత్రుల సందర్భంగా రోడ్డు మీద అమ్మవారి విగ్రహాన్ని పెట్టి పూజలు చేస్తామని, మరో వర్గం రామాలయంలో, దేవి నవరాత్రులు జరుపుతామని రెండు వర్గాలు పట్టు పట్టి పూజా కార్యక్రమం చేపట్టారు, గ్రామంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణం భక్తి పేరుతో రెండు వర్గాలుగా ఏర్పడి రెండు కులాలుగా చీలిపోవడంతో గ్రామంలో ఉన్న దళితులు బలహీన వర్గాలు మైనార్టీలు వర్గాలవారు గ్రామంలో ఏరోజు ఏం జరిగిందని భయం నీడలో బిక్కు బిక్కు ఉంటూ ప్రజలు కాలం గడుపుతున్నారు, ఇలాంటి గ్రామాలపై పోలీసులు దృష్టి సారించాలి. భక్తి పేరుతో కొన్ని మత శక్తులు గ్రామంలో ప్రవేశించి మత, రాజకీయాలు ఉపయోగించుకోవాలని ప్రయత్నిస్తుంటారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి గ్రామంలో జరిగే కార్యక్రమాలు అందరూ ఎటువంటి ఘర్షణ వాతావరణ ఏర్పడకుండా జరుపుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు . గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవడానికి ఎటువంటి ఆటకాలు కలిగించకుండా పోలీసులు అనుమతులు ఇవ్వాలి రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రామాలపై పోలీసులు దృష్టి పెట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# స్వర్ణ రత్నం గోపాల రావుకు చిరు సత్కారం



మైలవరం సెప్టెంబర్ 06 మనం న్యూస్ : స్థానిక మండలంలోని పుల్లూరు శివారు కొత్తగూడెం గ్రామానికి చెందిన సాయిరీ గోపాలరావు శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున హైదరాబాదులో భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ భవనం నందు సూర్యచంద్ర కల్చరల్ ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన క్లాసికల్ మ్యూజిక్ కార్యక్రమంలో కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు అను పాటకు సంగీతం అందించిన స్వర్ణ రత్నం గోపాలరావును సత్కరించి జ్ఞాపిక అందజేశారు. గోపాలరావు ను పలువురు అభినందించారు.

# పెరికీడు శివాలయంలో జన్మనక్షత్ర పూజలు

**▶▶ భక్తులకు తీర్ధ ప్రసాదాలు**

**అభిషేకాలు**



**హనుమాన్ జంక్షన్: సెప్టెంబర్ 06 ( మనం న్యూస్ ):** పెరికీడు శ్రీ ముక్తికాంతా సమేత శ్రీ ముక్తేశ్వరాలయౌలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకా వివిధ రకాల పళ్ల రసాలతో అభిషేకం వైభవంగా జరిగింది. అనంతరం అభిషేకం చేయించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదః మరియూ అన్న ప్రసాదం వితరణ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు కుందుర్తి సీతారామయ్య,కుందుర్తి శ్యాం, మహేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు నక్కా బాబు, నండూరి శర్మ,పుట్టి వీర్రాజు, సూర్యనారాయణ, వడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రైతు మృతి..
# పవన్ కళ్యాణ్ విచారం

**అమరావతి,సెప్టెంబర్,06,(మనం ప్రత్యేక ప్రతినిధి):** పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని యు.కొత్తపల్లి మండలం, పాత ఇసుకపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై రైతు పి. నూకరాజు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ఆదివారం సాయంత్రం నూకరాజు తన కుమారుడితో కలిసి పొలం పనుల్లో ఉండగా పిడుగుపాటుకు గురైనట్లు, ఈ ఘటనలో నూకరాజు అక్కడికక్కడే మృతి చెందగా, ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడినట్లు కలెక్టర్ తెలిపారు. మృతుడి కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం నుంచి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, గాయపడిన కుమారుడికి మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. నూకరాజు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురిసే సమయంలో పొలం పనుల్లో ఉన్న రైతులు, అలాగే బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు తక్షణం సురక్షిత ప్రాంతాలను ఆశ్రయించే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పవిత్ర సంఘంలో ఇంటర్ క్లబ్ రోలర్ స్కేటింగ్ స్పీడ్ ఛాంపియన్ షిప్

**▶▶ ప్రారంభించిన తెలుగుదేశం**

**పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు**

**జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6, మనం న్యూస్:** ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమ వద్ద ఇంటర్ క్లబ్ రోలర్ స్కేటింగ్ స్పీడ్ ఛాంపియన్ షిప్ 2026 కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు,సిఐ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ మైదానంలో ఆడేటప్పుడు శరీర ధ్రుడత్వం కన్నా మానసిక దృఢత్వం ఎంతో అవసరం అన్నారు. నేటి టెక్నాలజీ యుగంలో పిల్లలకు ఆటల పట్ల ఆసక్తి తగ్గుతుందని... తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పలు విభాగాలలోని విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ లు ఎండి కబీర్, ఎం. దిలీప్, చంటి, జడ్జిలుగా బి మురళీకృష్ణ, ఎం సుచిత్ర, పి హరిణి, ఎస్ లోకేష్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్యూటీ స్పా అండ్ సెలూన్ ప్రారంభం

**▶▶ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని సెలూన్ ను ప్రారంభించిన మాజీ రక్షణ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ బాల లత**

**▶▶ దేశ వ్యాప్తంగా 60కి పైగా బ్రాంచ్ లు కలిగిన** Studio99 UNISEX Salon **ఏపీలో మొట్ట మొదటి బ్రాంచ్ ఏర్పాటు**

**▶▶ కొరియన్ ట్రీట్ మెంట్, హైడ్రా ఫేషియల్స్ తో పాటు ప్రత్యేక చర్మ వైద్య నిపుణుల ఏర్పాటు**

**▶▶ రూ.1000తో మెంబెర్ షిప్ తీసుకుంటే 15 శాతం ప్రత్యేక ఆఫర్ తగ్గింపు**




**తాడేపల్లి, సెప్టెంబర్ 6, మనం న్యూస్:** మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని మణిపాల్ హాస్పిటల్ వద్ద గల ౹ఖహైట్స్ లో ఖ్టిఢీజొ 99ఖ్రాఐఖిఉగీ సెలూన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రక్షణ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ బాల లత హాజరై రిబ్బన్ కట్ చేసి సెలూన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టూడియో 99 ఖ్రాఐఖిఉగీ లో బ్యూటీ స్పా అండ్ సెలూన్ ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. మెట్రో నగరాలు అయిన హైదరాబాద్, డిల్లీ, బెంగుళూరు నగరాల్లో ఎలాంటి సదుపాయాలు ఉన్నాయో ఇక్కడ అంత కంటే గొప్ప స్థాయిలో ఉన్నాయని నిర్వాహకు లను అభినందించారు. విజయవాడ, తాడేపల్లి ప్రాంత వసూలు సద్వని యోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా తనను హెయిర్ స్పా, అన్ని రకాల ఫేషియల్స్ వరల్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ తనను ప్రత్యేకంగా ఆకట్టుకున్నా యన్నారు. ముఖ్యంగా బ్యూటీ ఎవేర్నెస్ కోసం కాస్మొటలజిస్ట్ లను ఏర్పాటు చేశారని, బ్యూటీ సొల్యూ షన్స్ కూడా నేర్చుకోవచ్చని మరియు రాబోయే రోజుల్లో విజయవాడలోనే మొదటి స్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం స్టూడియో 99 ఖ్రాఐఖిఉగీ సెలూన్ నిర్వాహకులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలోనే మొట్ట మొదటిగా ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేకంగా బ్యూటీ కి స్పందించి ప్రతి సమస్యకు సొల్యూషన్ ఉంటుందని అన్నారు. కొరియన్ ఫేషియల్స్, హైడ్రా ఫేషియల్స్ అందిస్తున్నా మని, ఇలాంటి లగ్జరీ సెలూన్ ఏపీలో ఎక్కడ లేదని, రీజనబుల్ ధరలకే అందరికి అందుబాటులో తమ సెలూన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సెలూన్ నిర్వాహకులు కె. సౌమిత్ రెడ్డి, అవుతు మన్విత రెడ్డి, కొండా పరి మళ రెడ్డి పాల్గొన్నారు.



# ఎఫ్ఆర్ఎస్‌లో ఇంత మతలబు ఉందా?




- **హాజరు ఒకలా.. గ్రౌండ్‌లో సిబ్బంది మరోలా!**
- **అటెండెన్స్‌లో అసలు ఆట ఎవరిది?**
- **కాంట్రాక్ట్ ఉద్యోగి చుట్టూ అనుమానాల ముసురు**

గుంటూరు,అమరావతి(మనం ప్రత్యేక ప్రతినిధి): గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ, శానిటేషన్ కాంట్రాక్ట్ సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అటెండెన్స్ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎఫ్ఆర్ఎస్లో నమోదవుతున్న హాజరు, క్షేత్రస్థాయిలో వాస్తవంగా విధులకు హాజరవుతున్న సిబ్బంది సంఖ్య మధ్య వ్యత్యాసం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సెక్యూరిటీ, శానిటేషన్ విభాగాల్లో మూడు షిఫ్టుల్లో కలిపి సుమారు 700 మంది పనిచేయాల్సి ఉన్నట్లు సమాచారం. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం అందులో సగం మంది కూడా కనిపించడం లేదని ఆసుపత్రి వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి షిఫ్టుల్లో వాస్తవంగా ఎంతమంది విధులకు హాజరవుతున్నారు? ఎఫ్ఆర్ఎస్లో ఎంతమంది హాజరు నమోదవుతోంది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిగితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అంటున్నారు. కాంట్రాక్ట్ సిబ్బంది సంఖ్యను కాగితాల్లో ఎక్కువగా చూపించి, అందుకు అనుగుణంగా ప్రభుత్వ బిల్లులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక రికార్డులు, బిల్లులు, ఎఫ్ఆర్ఎస్ డేటా, షిఫ్ట్వారీ హాజరు వివరాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది. ఎఫ్ఆర్ఎస్లో ఫేస్ రికగ్నిషన్ ద్వారా హాజరు నమోదవుతున్నప్పుడు.. అదే సిబ్బంది వాస్తవంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారా లేదా అన్నది క్రాస్ వెరిఫికేషన్ ద్వారా అధికారులు నిర్ధారించగలరన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్ట్ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల ప్రకారం ఒక్కొక్కరికి సుమారు రూ.21 వేల వరకు చెల్లింపులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. అయితే పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన మినహాయింపులు పోయిన తర్వాత కార్మికుడి బ్యాంకు ఖాతాలో వాస్తవంగా ఎంత మొత్తం జమ అవుతోందని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం నుంచి ఒక్కో కార్మికుడిపై ఏజెన్సీకి ఎంత మొత్తం విడుదలవుతోంది? అందులో కార్మికుడి వేతనం ఎంత? పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ, సర్వీస్ ఛార్జీలు, ఏజెన్సీ కమిషన్ తదితర పేర్లతో ఎంత మినహాయిస్తున్నారు? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని కార్మికులు కోరుతున్నారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలు ప్రతి నెలా సిబ్బంది హాజరు ఆధారంగా బిల్లులు సమర్పిస్తాయి. వాటిని ఆసుపత్రి అధికారులు పరిశీలించి ఆమోదించిన తర్వాతే చెల్లింపులు జరుగుతాయి. అయితే బిల్లుల పరిశీలన ఎవరు చేస్తున్నారు? ఎఫ్ఆర్ఎస్ డేటాను ఎవరు ధృవీకరిస్తున్నారు? హాజరు జాబితాను ఎవరు తయారు చేస్తున్నారు? బిల్లులను ఎవరు ఆమోదిస్తున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. అత్యంత కీలకమైన ప్రశ్నగా మరో అంశం తెరపైకి వస్తోంది. ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు, డేటా నిర్వహణ వంటి కీలక ప్రక్రియలను ఒక కాంట్రాక్ట్ ఉద్యోగికి అప్పగించడం వెనుక కారణం ఏమిటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయనకు నిజంగా అధికారిక బాధ్యతలు ఉన్నాయా? ఎఫ్ఆర్ఎస్ డేటాపై ఆయనకు యాక్సెస్ లేదా నియంత్రణ ఉందా? అనే అంశాలను ఉన్నతాధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ఆ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అనేది అధికారిక విచారణలోనే తేలాల్సి ఉంది. ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అధికారికంగా ఏ బాధ్యతలు అప్పగించారు? ఎవరి ఆదేశాలతో ఆయన ఈ ప్రక్రియలో భాగమయ్యారు? ఆయనకు ఉన్నతాధికారులు ఎలాంటి అధికారాలు ఇచ్చారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఎవరు ఎవరిని కాపాడుతున్నారు? ఎవరి ఆదేశాలతో నిర్ణయాలు జరుగుతున్నాయి? బిల్లులను ఎవరు ధృవీకరిస్తున్నారు?ఎవరు ఆమోదిస్తున్నారు? ప్రభుత్వ నిధులు వాస్తవంగా ఎవరికి చేరుతున్నయానో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు వాటాలు వెళుతున్నట్టు సమాచారం. ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము. కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కార్మికుడికి ప్రభుత్వం నిర్ణయించిన వేతనం, చట్టబద్ధమైన ప్రయోజనాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాలి. తమకు రావాల్సిన వేతనంలో వివిధ పేర్లతో అన్యాయమైన కోతలు జరుగుతున్నాయంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన మినహాయింపులు ఎంత? ఇతర మినహాయింపులు ఏవి? అన్నది అధికారిక లెక్కల ద్వారానే స్పష్టమవుతుంది. ఇటీవల ఆసుపత్రి నుంచి వెళ్లిపోయిన లేదా విధులు మానేసిన కొంతమంది కార్మికులను కూడా ఎఫ్ఆర్ఎస్లో నమోదు కావాలని ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై కూడా విచారణ జరిపించాలని కార్మికులు కోరుతున్నారు.ఎఫ్ఆర్ఎస్ డేటా, షిఫ్ట్వారీ హాజరు, వేతన చెల్లింపులు, బ్యాంకు స్టేట్మెంట్లు, పీఎఫ్-ఈఎస్ఐ చెల్లింపులు, కాంట్రాక్ట్ బిల్లులు, ఏజెన్సీకి చెల్లించిన మొత్తం-ఇవన్నీ సమగ్రంగా పరిశీలిస్తే ఆరోపణల్లో వాస్తవమెంతో తేలుతుందని కార్మికులు అంటున్నారు. కార్మికుల హక్కులకు భంగం కలగకుండా, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా గుంటూరు జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపించాలని కార్మికులు కోరుతున్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,సెప్టెంబర్,06,(మనం న్యూస్):** జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 7 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీల స్థితిగతులను సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఝ్ఝుజూౌ్టఛ్రఝు.్చఇఃజౌ౧.జీ్మ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి ఆధారిత ఉత్పత్తులకు వేదికగా 'నేచురలింగ్'

- **ముసాఫిబ్రల్ ఆధ్వర్యంలో నేచర్లింక్ స్టోర్ ప్రారంభం**



**విజయవాడ, సెప్టెంబర్ 6,మనం న్యూస్:** ప్రకృతి అనుకూలమైన, పర్యావరణ హితమైన ఉత్పత్తులను ప్రజలకు అందించడంతో పాటు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ముసాఫిబ్రల్ (నేచురల్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ్స్టాఢ్ఛుజూజ్ఞీ - ౧ాఆ ్స్టాఢ్ఛుజూ ఔజీజ్చ్టఞజూ్ఛ ్ఖ్టఞజ్టీుజీ్ఛ' స్టోర్ను విజయవాడలో ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు , ఏపీ టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ నాయుడు , జిల్లా టూరిజం అధికారి డా. కొల్లేటి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై నేచురలింగ్ స్టోర్ను ప్రారంభించారు.అలాగే హెల్త్ డిపార్ట్మెంట్కు చెందిన శ్రీధర్ బాబు , వెంకట్ రెడ్డి , కృష్ణా హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి కార్యక్రమంలో పాల్గొని నేచర్లింక్కు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముసాఫిబ్రల్ మరియు నేచురల్ వ్యవస్థాపక ులు పి. శ్రీనివాసులు , చి. ఆనందకుమారి ప్రకృతి ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమని అన్నారు. ముసాఫిబ్రల్, నేచురలింగ్ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని, వారి ఉత్పత్తులను జాతీయ స్థాయితో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేసే దిశగా ప్రోత్సహించేందుకు సహకరిస్తామని తెలిపారు. నేచురలింగ్ ప్రత్యేకత అనేది ప్రకృతి, సంప్రదాయం, సుస్థిర జీవన విధానాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రత్యేకమైన బ్రాండ్. అరటి, వెదురు, వాటర్ హయసింత్, సిసల్, జనపనార (జూట్), కొబ్బరి వంటి సహజ ఫైబర్లతో తయారు చేసిన హ్యాండ్మేడ్ పేపర్, బుట్టలు, బ్యాగులు, మ్యాట్స్, రోప్స్, హ్యాండీక్రాఫ్ట్స్, గృహోపకరణాలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు మరియు పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయ ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ప్రకృతి వనరులను వృథా చేయకుండా వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం నేచురలింగ్ ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా అరటి పంటలో మిగిలిపోయే కాండం, వ్యర్థ పదార్థాల నుంచి ఫైబర్ను సేకరించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రైతులకు, గ్రామీణ మహిళలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోంది. ముసాఫిబ్రల్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సహజ ఫైబర్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందిసూ ్త, వారి నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మార్చేందుకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారతతో పాటు స్థానిక వనరులు - స్థానిక నైపుణ్యాలు - ప్రపంచ మార్కెట్ అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.భవిష్యత్తులో సహజ ఉత్పత్తులను మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, భారతీయ సహజ ఫైబర్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు. ప్రకృతితో అనుసంధానం సంప్రదాయంతో సృష్టి గ్రామీణ మహిళలతో సాధికారత ప్రపంచ మార్కెట్కు సహజ ఉత్పత్తులు అనే ఆలోచనతో నేచురలింగ్ ముందుకు సాగుతోంది.

# ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ,సెప్టెంబర్,06,(మనం న్యూస్): ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో చీర సారె సమర్పించిన భక్తులు



గన్నవరం/ఉంగుటూరు, సెప్టెంబర్ 6(మనం న్యూస్): ఉంగుటూరు మండలం వేంపాడు గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత, శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. గంగానమ్మ తల్లిని తమ ఇంటి ఇలవేల్పుగా, కన్న ఆడపడుచుగా భావించే గ్రామస్థులు , పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళకరమైన శ్రావణ ఆదివారం నాడు తల్లిని దర్శించుకోవడం వల్ల సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.ఈ ఉత్సవంలో భాగంగా మహిళలు సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీర సారెలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, భోగభాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. శ్రావణమాసపు చివరి ఆదివారం సందర్భంగా గంగానమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు భవ్య దర్శనమిచ్చారు.అంతకుముందు, ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన జల హారతి ఊరేగింపు గ్రామంలో కన్నులపండువగా సాగింది. స్థానిక వినాయకుడి గుడి వద్ద నుంచి మహిళలు మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ భారీ ప్రదర్శనగా బయలుదేరారు. పసుపు కుంకుమ పూజలు చేస్తూ, 108 బిందెలతో కూడిన పవిత్ర జల హారతులను చేతపట్టుకుని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ ఊరేగింపుతో వేంపాడు గ్రామం మొత్తం దైవనామస్మరణతో మారుమోగింది.

# పి.జి.ఆర్.ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

- పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100
- టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి
- అర్జీల వివరాలు తెలుసుకోవచ్చు
- క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయవచ్చు

గుంటూరు, సెప్టెంబర్ 6(మనంప్రతినిధి) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)ను ప్రతీ సోమవారం జిల్లా,మండల స్థాయిలో అన్ని కార్యాలయాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు.పి.జి.ఆర్.ఎస్ టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి అర్జీల వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.మీ కోసం వెబ్ సైట్లో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించవచ్చని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు నేరుగా సోమవారం నిర్వహిస్తున్న పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు సమర్పించవచ్చని లేదా మీ కోసం వెబ్ సైట్ఋజూౌట్రఝ.ఃఇజౌరి.జీ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) లో కూడా అర్జీలు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.పి.జి.ఆర్.ఎస్ కు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1100 ను వినియోగించుకొని,అర్జీల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని సూచించారు.క్యూఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయవచ్చని చెప్పారు.



# పవిత్ర సంఘంలో ఇంటర్ క్లబ్ రోలర్ స్కేటింగ్ స్పీడ్ ఛాంపియన్ షిప్

- ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 6, మనం న్యూస్: ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమ వద్ద ఇంటర్ క్లబ్ రోలర్ స్కేటింగ్ స్పీడ్ ఛాంపియన్ షిప్ 2026 కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామ య్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు,సిఐ సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ మైదానంలో ఆడేటప్పుడు శరీర ధృడత్వం కన్నా మానసిక దృఢత్వం ఎంతో అవసరం అన్నారు. నేటి టెక్నాలజీ యుగంలో పిల్లలకు ఆటల పట్ల ఆసక్తి తగ్గుతుందని... తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పలు విభాగాలలోని విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ కోచ్ లు ఎండి కబీర్, ఎం. దిలీప్, చంటి, జడ్జిలుగా బి మురళీకృష్ణ, ఎం సుచిత్ర, పి హరిణి, ఎస్ లోకేష్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మతసామరస్యం శాంతి భద్రతలే ప్రథమ ప్రాధాన్యం

- గణేష్ మండపాలకు ఆన్లైన్ సింగిల్ విండో ద్వారా సత్వర అనుమతులు




గుంటూరు సెప్టెంబర్ : 6 (మనం న్యూస్ ప్రతినిధి):గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐ.పి.ఎస్ గుంటూరు జిల్లాలో రాబోయే వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాల ఏర్పాటుకు భక్తులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 'సింగిల్ విండో విధానం'ద్వారా సులభంగా,సత్వరంగా అనుమతులు మంజూరు చేస్తున్నట్లు గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్, ఐ.పి.ఎస్. తెలిపారు.గణేష్ మండపాల అనుమతుల కోసం పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల నుంచి అవసరమైన అనుమతులను ఒకే చోట సులభంగా పొందే విధంగా జ్ఞిఇఱ//ఝ్చుఇజ్ఞిఝరి.ఝ/ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే సదుపాయం అందుబాటులో ఉందని ఎస్పీ తెలిపారు. దరఖాస్తుదారులు ముందుగానే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని, సంబంధిత శాఖల నిబంధనలను పాటిస్తూ అనుమతులు పొందాలని సూచించారు. మండపాల ఏర్పాటులో నిర్వాహకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,అధికారులకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.మండపాల వద్ద క్షేత్రస్థాయి తనిఖీలు.గుంటూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పరిధిలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి గణేష్ మండపాన్ని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఎస్పీ ఆదేశించారు.మండపం ఏర్పాటు చేసే ప్రదేశం,రహదారికి ఉన్న దూరం, ప్రజల రాకపోకలకు కలిగే ఇబ్బందులు,అత్యవసర వాహనాల రాకపోకలకు అవకాశం, విద్యుత్ వైరింగ్, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే తుది అనుమతులు జారీ చేయాలని స్పష్టం చేశారు. అగ్ని, విద్యుత్ భద్రతకు అధిక ప్రాధాన్యం.మండపాల వద్ద విద్యుత్ వైరింగ్, విద్యుత్ కనెక్షన్లు, జనరేటర్లు, లైటింగ్ ఏర్పాట్లు తదితర అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలు, అగ్నిమాపక సిలిండర్లు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షితంగా బయటకు తరలించే విధంగా తగిన ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు.గణేష్ మండపాల ఏర్పాటుతో సాధారణ ట్రాఫిక్కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు.ప్రధాన రహదారులు,కూడళ్ళు, ఆసుపత్రులు,పాఠశాలలు,మార్కెట్లు తదితర ప్రాంతాల్లో మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ ట్రాఫిక్ మార్గాలను ముందుగానే గుర్తించాలని సూచించారు. మండపాల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక.వినాయక నిమజ్జన ఊరేగింపు మార్గాలు, నిమజ్జనం చేసే ప్రదేశాలు, ఊరేగింపు జరిగే తేదీ, సమయం తదితర వివరాలను ముందుగానే సమీక్షించి, అవసరమైన భద్రతా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్,లైటింగ్, అత్యవసర సేవలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాలు,పోలీస్ నిఘా.ముఖ్యమైన మండపాలు, రద్దీ ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు,నిమజ్జన ప్రదేశాల వద్ద అవసరమైన మేరకు సీసీ కెమెరాలు, పోలీస్ నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సున్నితమైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనుమతుల దరఖాస్తులు పెండింగ్లో ఉంచకూడదు. గణేష్ మండపాల అనుమతుల కోసం వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసరంగా పెండింగ్లో ఉంచకుండా, నిబంధనల మేరకు వీలైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని ఎస్పీ అధికారులకు సూచించారు. అనుమతుల ప్రక్రియలో నిర్వాహకులకు అవసరమైన సహకారం అందిస్తూ,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అన్ని శాఖల అధికారులను కోరారు. మతసామరస్యానికి భంగం కలగకుండా సంయమనం పాటించాలి.గణేష్ ఉత్సవాల సందర్భంగా కుల,మత సామరస్యానికి ఎలాంటి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఇతర మతాలు,వర్గాల మనోభావాలను గౌరవిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని, ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు,నినాదాలు, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియాలో కూడా ఎలాంటి పుకార్లు,తప్పుడు సమాచారం లేదా వివాదాలకు దారితీసే పోస్టులను ప్రచారం చేయవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.ఉత్సవాల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే,చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐ.పి.ఎస్.హెచ్చరించారు.గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో, ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు ఉత్సవ కమిటీలు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.ప్రజల భద్రత, మతసామరస్యం, శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రథమ ప్రాధాన్యమని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.

# నందిగామ పట్టణ విస్తృతస్థాయి కూటమి సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

- **32 వార్డులు.. చైర్పర్సన్ స్థానం.. నందిగామ మున్సిపాలిటీపై కూటమి జెండా..**
- **కార్యకర్తల సమిష్టి కృషితోనే అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం.**
- **మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి.**
- **టికెట్ రాని వారు నిరుత్సాహపడొద్దు.. పార్టీ నిర్ణయమే శిరోధార్యం – కూటమి ధర్మాన్ని పాటిస్తూ ప్రతి వార్డులో విజయమే లక్ష్యం..**



**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని శ్రీకరం కళ్యాణమండపంలో నందిగామ పట్టణ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### కార్యకర్తల కష్టంతోనే చారిత్రాత్మక విజయం.

కార్యకర్త జై జై కార్యకర్త అంటూ కార్యకర్తల సేవలను కొనియాడిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నందిగామ పట్టణ ప్రజలు కూటమికి 8 వేలకుపైగా ఓట్ల మెజారిటీ అందించడం తన వ్యక్తిగత విజయం కాదని, ప్రతి కార్యకర్త అహర్నిశలు చేసిన కృషి, శ్రమ, త్యాగాల ఫలితమేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, పెరిగిన పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాల సమాచారాన్ని ప్రజల ఇంటి గడపకు తీసుకెళ్లింది కార్యకర్తలేనని అన్నారు. పట్టణంలో మంచినీరు, డ్రైనేజీ, వీధిలైట్ల వంటి సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారం అయ్యే వరకు పట్టుదలతో పనిచేసింది కూడా కార్యకర్తలేనని ప్రశంసించారు.

### మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం.

నందిగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు కీలక ఘట్టంగా మారబోతున్నాయని, అందుకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమష్టిగా సిద్ధం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నందిగామలో వార్డుల సంఖ్య 20 నుంచి 32కు పెరిగిందని, చైర్పర్సన్ను కౌన్సిలర్లు ఎన్నుకునే విధానానికి బదులుగా ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానం రావడంతో ప్రతి ఓటరుకు రెండు ఓట్లు ఉండనున్నాయని వివరించారు. ఒక ఓటు వార్డు అభ్యర్థికి.. మరో ఓటు చైర్పర్సన్ అభ్యర్థికి ఉండటంతో ప్రతి ఓటు అత్యంత కీలకమని, ఈ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త తన పరిధిలోని ప్రతి కుటుంబంతో అనుసంధానం కావాలని సూచించారు.

### 32 వార్డులు.. 32 అవకాశాలు.

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఒక్కరికే ఉంటుందని, మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం 32 మంది అభ్యర్థులకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ కోసం పనిచేస్తున్న అనేక మంది సమర్థులైన నాయకులు టికెట్ ఆశించడం టీడీపీకి ఉన్న బలమని పేర్కొన్నారు. 32 వార్డులు.. 32 టికెట్లు.. ఆశించే వారు వందల్లో ఉన్నారు. ఇది మన బలహీనత కాదు.. తెలుగుదేశం పార్టీకి ఉన్న బలం అని అన్నారు. ఒక్కో వార్డుకు ఒక్క టికెట్ మాత్రమే ఇవ్వగలిగే పరిస్థితిలో అవకాశం రాని వారికి బాధ కలగడం సహజమేనని, వారి ఆవేదనను తాను అర్థం చేసుకుంటున్నానని చెప్పారు.

### కూటమి ధర్మమే మన బలం.

ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి ఎన్నికల బరిలోకి వెళ్తున్నామని,ఇది వ్యక్తిగత ఇష్టాయిష్టాలకు సంబంధించిన విషయం కాదని, అధిష్ఠానం తీసుకునే నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ శిరోధార్యంగా స్వీకరించాలని సూచించారు. మిత్రపక్షానికి టికెట్ కేటాయించిన వార్డులో ఆ అభ్యర్థిని తమ సొంత అభ్యర్థిగా భావించి గెలిపించాలని, మనం వారి విజయానికి అండగా నిలిస్తే.. వారు కూడా మన చైర్పర్సన్ అభ్యర్థి విజయానికి అండగా నిలుస్తారని తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటించడం ద్వారా ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

### టికెట్ ఒక్కటే సేవకు మార్గం కాదు.

పార్టీ కోసం పనిచేయడానికి టికెట్ ఒక్కటే మార్గం కాదని కార్యకర్తలు గుర్తించాలని తంగిరాల సౌమ్య సూచించారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ, సూపర్ మార్కెట్ కమిటీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, దేవాలయ పాలక మండళ్లు, సహకార సంఘాలు, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు, కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు వంటి అనేక అవకాశాలు ఉన్నాయని వివరించారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన గుర్తింపు, అవకాశం కల్పించే బాధ్యత పార్టీపై ఉందని భరోసా ఇచ్చారు.

పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి.

టికెట్ రాలేదని ఎవరూ పార్టీ కార్యక్రమాలకు దూరం కాకూడదని, అసంతృప్తితో వార్డుల్లో వాతావరణాన్ని చెడగొట్టవద్దని ఎమ్మెల్యే సూచించారు. తొందరపడి పార్టీకి వ్యతిరేకంగా అడుగు వేయడం ఎవరికీ మంచిది కాదని హితవు పలికారు.

పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేస్తే కూటమి ధర్మానికి విఘాతం కలిగించినట్లవుతుందని, అటువంటి సందర్భాల్లో పార్టీ కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే నందిగామ కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకంగా ఎప్పటికీ పనిచేయరనే పూర్తి నమ్మకం తనకు ఉందని అన్నారు.

### నందిగామలో కూటమి జెండా ఎగరాలి.

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 32 వార్డుల్లో విజయం సాధించడం, చైర్పర్సన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం, నందిగామ మున్సిపాలిటీపై కూటమి జెండా ఎగురవేయడం తమ ఏకైక లక్ష్యమని తంగిరాల సౌమ్య ప్రకటించారు.

ఒకరి కోసం మరొకరు నిలబడి, ఒకరి విజయాన్ని మరొకరు తమ విజయంగా భావించి సమష్టిగా పనిచేస్తే నందిగామలో కూటమిని అడ్డుకునే శక్తి ఏదీ ఉండదని ధీమా వ్యక్తం చేశారు.

ఈరోజు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. వచ్చే సారి మనం నందిగామ మున్సిపల్ బోర్డు ప్రమాణ స్వీకార వేదికపై కలుసుకోవాలి. అప్పుడు ఈ హాల్లో ఉన్న ప్రతి ముఖంలోనూ విజయగర్వాన్ని చూడాలి అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సమావేశంలో కూటమి ముఖ్య నాయకులు, వివిధ హోదాల చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, పట్టణ నాయకులు, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నందిగామలో బీజేపీ నూతన కార్యాలయం ప్రారంభం

- **కుల మతాలకతీతంగా సేవలందించాలి**
- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి**
- **ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నందిగామ బీజేపీ పార్టీ కార్యాలయం వేదికగా నిలవాలని మాజీ కేంద్ర మంత్రి విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనాచౌదరి) పిలుపునిచ్చారు. నందిగామ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన బీజేపీ కార్యాలయాన్ని ఆదివారం సుజనా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ నూతన కార్యాలయం ప్రజాసేవే లక్ష్యంగా కేంద్ర బిందువుగా మారాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు సేవా భావంతో ప్రజల మధ్య ఉంటూ పనిచేయాలని కోరారు. బీజేపీ 1984 లోక్ సభ ఎన్నికల్లో కేవలం 2 స్థానాలతో ప్రారంభమై నేడు అత్యధికంగా 303 స్థానాలకు చేరుకోవడం భారత రాజకీయ చరిత్రలోనే అత్యంత అసాధారణమైన ప్రస్థానం అన్నారు. ప్రతి కార్యకర్త సేవా గుణంతో కష్టపడి పనిచేసి అంచలంచెలుగా ఎదగాలన్నారు.నందిగామ బీజేపీ పార్టీ నాయకుల , కార్యకర్తల సమిష్టి సహకారంతోనే పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగలిగామన్నారు.. ప్రజలకు అవసరమైన విద్య ,వైద్య రంగాల్లో సుజనా ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోట్లాది మంది సభ్యులతో దేశంలోనే అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించిందన్నారు. ఆంధ్రప్రదేశ్లోను భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టించి పనిచేయాలన్నారు. ప్రతి గ్రామం, వార్డు స్థాయి వరకు బీజేపీ పార్టీను విస్తరించాలన్నారు.బీజేపీ నాయకులు ఉన్నం గిరిధర్, పోరుగంటి నరసింహారావు, కొల్లు నాగేశ్వరరావు, బర్రె శివ కృష్ణారెడ్డి, సీతారామయ్య, రావూరి రమేష్, బండారు వెంకట నాగ కేదారేశ్వర శర్మ,గొనెల సత్యం తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశం విస్తృతస్థాయి కూటమి సమావేశంలో అనాసాగరం మహిళలు

**నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్):** నందిగామ పట్టణ కుటమి ముఖ్య నాయకులకు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశా కార్యక్రమానికి అనసాగరం గ్రామ మహిళలు విస్తృతస్థాయి కూటమి సమావేశంలో గ్రామ యువ నాయకుడు దుగ్గిదేవి గోపికృష్ణ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.



# అన్నేపాగకు సామినేని ఉదయభాను నివాళి



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్ః** అందరి మంచి కోరే మంచి మనసున్న నేత అన్నేపాగ సుందర రావు అని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఘన నివాళులు అర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర్ రావు దశదిన కార్యక్రమాలలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని అన్నే పాగ సుందర రావు చిత్రపటం వద్ద ఘన నివాళులర్పించారు. అందరి మంచి కోరే మంచి మనసున్న నేత సుందర రావు అని వారు లేని లోటు తీర్చలేనిదని ఈ సందర్భంగా సామినేని ఉదయభాను అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నేపాగ సుందర రావు కుటుంబ సభ్యులు పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయ ప్రారంభోత్సవంలో

## పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని , ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటును పర్యవేక్షించిన కౌన్సిలర్ వట్టెం మనోహర్



జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్: పట్టణంలోని 5 వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు వీధి లైట్స్ ఏర్పాటును అవార్డు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ పర్యవేక్షించారు. స్థానిక జగ్గయ్యపేట పట్టణం లోని 5 వ వార్డులో చాలా కాలంగా గౌతమి స్కూలు సమీపంలో లో విద్యుత్ స్తంభాలు, వీధి లైట్స్ లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడు తున్నారు. వారి విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ విద్యుత్ శాఖ అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ఏ ఈ, డిఈ లతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. ఆదివారం వార్డులో నూతనముగా 2 విద్యుత్ స్తంభాలు లైట్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ ఈ పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మనోహర్ విద్యుత్ ఏఈ , డి ఈ లకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా అవార్డు ప్రజలు నూతనంగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి నందుకు కౌన్సిలర్ మనోహర్ కు ధన్యవాదములు తెలియజేశారు .

## నేరాలకు దూరంగా ఉంటూ చట్టబద్ధమైన జీవనం సాగించాలి



గుంటూరు సెప్టెంబర్ : 6 (మనం న్యూస్ ప్రతినిధి):గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు మరియు చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ. గతంలో జరిగిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని, ఇకపై ఎలాంటి నేరాలకు పాల్పడకుండా చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని సూచించారు.కుటుంబ సభ్యుల భవిష్యత్తును,సమాజంలో తమ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని చెడు స్నేహాలు, అసాంఘిక కార్యకలాపాలు మరియు నేరప్రవృత్తికి దూరంగా ఉండాలని హితవు పలికారు. నేరరహిత సమాజ నిర్మాణం, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే గుంటూరు జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం.

## ఈ నెల 7వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..



మచిలీపట్నం: సెప్టెంబర్ 6,(మనం న్యూస్): ఈ నెల 7వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ఝ్బ్బుజొ్చ్ఝ్బ్బుజుజొ్గి.జీ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు క్యూఆర్ కోడ్ ద్వారా కూడా స్పందన తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# అన్నెపాగ సుందర్ రావు సేవలు చిరస్మరణీయం

కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్



జగ్గయ్యపేట సెప్టెంబర్ 6 మనం న్యూస్: సీనియర్ నేత బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నె పాగ సుందర రావు తెలుగుదేశం పార్టీకి ,బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం నివాళులర్పించారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర్ రావు ఇటీవల మతి చెందడం పట్ల మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డులోని సుందర్ రావు నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కార్యక్రమంలో నెట్టెం శ్రీ రఘురామ్ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ, అన్నెపాగ సుందర్ రావు మతి తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి సుదీర్ఘకాలంగా అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకుడిగా, న్యాయవాదిగా ప్రజలకు సేవలందించిన సుందర్ రావుసేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేసిన నాయకుడిగా సుందర్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారని ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం పొందలేని పేదలు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారికి ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తూ, న్యాయం అందేలా నిరంతరం కషి చేసిన న్యాయవాదిగా అన్నెపాగ సుందర్ రావు ప్రత్యేక గుర్తింపు పొందారుఅన్నారు. న్యాయవాద వర్గానికి కూడా ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఒక మంచి నాయకుడిని, నిబద్ధత కలిగిన న్యాయవాదిని, ఆత్మీయ సహచరుడిని కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి, న్యాయవాద వర్గానికి, తీరని లోటని పేర్కొన్నారు. సుందర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని, మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని నెట్టెం శ్రీ రఘురామ్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## పెరిఫెరల్ న్యూరోపతి చికిత్సలో ఆధునిక పరిణామాలపై లలితా (పి వీ ఎస్) ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో తొలి 'లలితా (సి ఎం ఇ)' సిరీస్




గుంటూరు సెప్టెంబర్ : 6 (మనం న్యూస్ ప్రతినిధి): గుంటూరులోని లలితా పీవీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ''లలితా (సి ఎం ఇ)' 'లో తొలి కార్యక్రమంగా 'పెరిఫెరల్ న్యూరోపతిలో ఆధునిక పరిణామాలు' అనే అంశంపై సైంటిఫిక్ (సి ఎం ఇ) కార్యక్రమాన్ని ఆదివారం, సెప్టెంబర్ 6, 2026న లలితా (పి వీ ఎస్) ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి డాక్టర్ పి.వి. రాఘవ శర్మ, చైర్మన్, లలితా (పి వీ ఎస్) ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభించారు.ముంబై,బాంబే హాస్పిటల్కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ దిల్కర్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. విజయ, మేనేజింగ్ డైరెక్టర్ మరియు హెడ్, న్యూరో సైన్సెస్ విభాగం, అలాగే డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, డీన్ మరియు హెచ్ ఓడీ, న్యూరోసర్జరీ విభాగం పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ పి.వి. రాఘవ శర్మ మాట్లాడుతూ, లలితా (పి వీ ఎస్) ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభమైన నాటి నుంచి అకడమిక్స్ మరియు వైద్య వృత్తిపరమైన విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వస్తోందని తెలిపారు. వైద్యులు, పీజీ విద్యార్థుల కోసం సంస్థలో క్రమం తప్పకుండా అకడమిక్ సెషన్లు, క్లినికల్ మీటింగ్స్, విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ అకడమిక్ ఉత్సాహానికి కొనసాగింపుగా 'లలితా (సి ఎం ఇ) సిరీస్' ను ప్రారంభించామని, ఇకపై ఈ కార్యక్రమాలను కొత్త ప్రాంగణంలో క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. ఈ (సి ఎం ఇ) కార్యక్రమంలో పెరిఫెరల్ న్యూరోపతి రంగంలో తాజా పరిణామాలు, ఆధునిక చికిత్సా విధానాలు మరియు ఆచరణాత్మక వైద్య విధానాలపై ప్రముఖ వైద్య నిపుణులు ప్రసంగించారు.ముంబై, బాంబే హాస్పిటల్ కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఖాదిల్కర్ 'ఎమర్జింగ్ ల్యాండ్ స్కేప్ ఆఫ్ ఇమ్యూన్-మీడియేటెడ్ న్యూరోపతీస్'అనే అంశంపై ప్రసంగించారు. పెరిఫెరల్ న్యూరోపతీల ్ర 5 వంటి వ్యాధి పరిస్థితుల గురించి ఆయన వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో నడకలో అస్థిరత, చేతులు లేదా శరీరంలో వణుకు , కాళ్ళు చేతులు వీక్నెస్ (బలహీనత) వేగంగా పెరగటం వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. అలాగే పెరిఫెరల్ నర్వలను దృశ్యరూపం లో.పరిశీలించేందుకు న్యూరోగ్రఫీ మరియు నర్వ్ అల్ట్రాసౌండ్ వంటి ఆధునిక ఇమేజింగ్ పద్ధతులు ఉపకరిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ కు చెందిన డాక్టర్ ఆర్. మురళీధర్ రెడ్డి 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ డయాబెటిక్ న్యూరోపతీస్' అనే అంశంపై ప్రసంగించారు. మధుమేహ నియంత్రణతో పాటు కొలెస్ట్రాల్ అధిక బరువు (ఒబెసిటీ), రక్తపోటు వంటి ఇతర రిస్క్ ఫ్యాక్టర్లను నియంత్రించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా డయాబెటిక్ న్యూరోపతి రాకుండా నిరోధించడంలో లేదా దాని తీవ్రత పెరగకుండా నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. డయాబెటిక్ న్యూరోపతి చికిత్సలో స్పైనల్ కార్డ్ స్టిమ్యులేషన్ అనే ఆధునిక మరియు శాస్త్రీయ ఆధారాలతో కూడిన న్యూరోమాడ్యులేషన్ విధానం కూడా ఒక ముఖ్యమైన కొత్త చికిత్సా అవకాశంగా ఉందని వివరించారు. ఈ( సి ఎం ఇ) కార్యక్రమానికి 200 మంది ప్రతినిధులు ఉత్సాహంగా హాజరయ్యారు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ప్రాంతాలు,నగరాల నుంచి వచ్చిన వైద్యులు, న్యూరాలజిస్టులు,పీజీ విద్యార్థులు, వివిధ మెడికల్ కాలేజీలు మరియు టీచింగ్ హాస్పిటల్స్కు చెందిన పీజీ విద్యార్థులు,ఫ్యాకల్టీ సభ్యులు ఉన్నారు.

# నవ గుంటూరుకి నాంది నగర కమిషనర్




**గుంటూరు నగరపాలక సంస్థ సెప్టెంబర్ 6 (మనం న్యూస్ ప్రతినిధి):** నవ గుంటూరుకి నాంది రూ.53.76 కోట్లతో నగర రూపురేఖలు మార్చే సుందరీకరణ,అభివృద్ధి ప్రాజెక్టులకు జిఎంసి శ్రీకారం ప్రధాన జంక్షన్లు,థీమ్ పార్క్ లు, నైబర్ హుడ్ పార్క్ లు, మిర్చి థీమ్ తో పార్క్,పబ్లిక్ టాయ్ లెట్స్ ఏర్పాటు. కమిషనర్ కె.మయూర్ అశోక్ గుంటూరు నగరాన్ని ఆధునిక మౌలిక వసతులు, పచ్చదనం మరియు మెరుగైన సౌకర్యాలతో కూడిన నవ గుంటూరుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటూరు నగరపాలక సంస్థ బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం,రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించడం, పారిశుధ్యాన్ని బలోపేతం చేయడం మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడమే ధ్యేయంగా రూ.53.755 కోట్ల అంచనా వ్యయంతో 6 ప్రధాన విభాగాలలో నగరవ్యాప్త అభివృద్ధి పనులకు ప్రణాళికలు ఆమోదించబడ్డాయి. ఈ సందర్భంగా నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ.కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దిశా నిర్దేశం, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి సిఎం.సాయికాంత్ వర్మ మార్గదర్శకత్వం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో భారీ ప్రాజెక్టుల సాకారానికి మార్గం సుగమమైందని తెలిపారు.నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రాకపోకలను నియంత్రించి, రహదారి భద్రతను పెంచేందుకు రూ.17.93 కోట్లతో బిఆర్ స్టేడియం, పివికె నాయుడు మార్కెట్, హిందూ కాలేజీ, కలెక్టరేట్ జంక్షన్, మెడికల్ క్లబ్, చుట్టుగుంట, మరియు నాజ్ సెంటర్ల జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ చేపట్టనున్నామన్నారు. జంక్షన్ల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు కాబుల్ స్టోన్ పేవింగ్ పరిచయం చేయడంతో పాటు ల్యాండ్స్కేపింగ్, ఆకర్షణీయమైన లైటింగ్, నాణ్యమైన సైన్బోర్డులు మరియు పాదచారులకు అనుకూలమైన మౌలిక వసతులను కల్పించి నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగర ప్రజలకు వినూత్న రీతిలో వినోదాన్ని పంచేందుకు రూ.7.30 కోట్ల వ్యయంతో 6 విభిన్నమైన థీమ్ పార్కులను అభివృద్ధి చేయనున్నామని, వీటిలో భాగంగా లాల్ జాన్ భాష పార్కును 'మహిళా థీమ్'తో, సీతారాం నగర్ పార్కును 'సూపర్ హీరో థీమ్'తో, హౌసింగ్ బోర్డు కాలనీ పార్కును 'సైన్స్ థీమ్'తో, ఉద్యోగ నగర్ పార్కును 'కార్టూన్ పార్క్'గా, కొరిటెపాడులోని అలపాటి వెంకటరామయ్య పార్కును 'గ్లో పార్క్'గా మరియు శాంతి నగర్ పార్కును 'మెడిటరేనియన్ థీమ్'తో సిద్ధం చేయనున్నామన్నారు. వీటితో పాటు స్థానికులకు ప్రశాంతంగా గడిపేందుకు నగరంలోని 21 ప్రాంతాల్లోని ఓపెన్ స్పేస్ లను నైబర్హుడ్ పార్కులుగా రూ.7.01 కోట్లతో నవీకరించి పచ్చదనం, వాకింగ్ ట్రాక్లు, బెంచీలు మరియు పిల్లల ఆట స్థలాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. నగరంలో పారిశుధ్య ప్రమాణాలు పెంచి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని.అందించేందుకు రూ.10.58 కోట్ల అంచనా వ్యయంతో 30 ప్రదేశాలలో ఆధునిక పబ్లిక్ టాయ్ లెట్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నామన్నారు. ఈ టాయ్ లెట్స్ ల్లో పురుషులు, మహిళలకు ప్రత్యేక వసతులతో పాటు దివ్యాంగులకు అనుకూలమైన డిజైన్, నిరంతర నీటి సరఫరా, హ్యాండ్ వాషింగ్ సౌకర్యం, మెరుగైన వెంటిలేషన్, విద్యుత్ మరియు పక్కా మురుగునీటి నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు ఉంటుందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ నగరానికి పచ్చని మెరుగులద్దేందుకు ఫేజ్-1లో రూ.9.345 కోట్లతో 13 ప్రధాన మార్గాలలో రహదారి అవెన్యూ ప్లాంటేషన్ మరియు సెంట్రల్ డివైడర్ల వెంట అలంకార మొక్కల పెంపకంతో విస్తృతమైన సుందరీకరణ పనులు జరుగుతాయన్నారు. ఆసియాలోనే అతిపెద్ద మిర్చి మార్కెట్గా గుంటూరుకున్న అంతర్జాతీయ గుర్తింపును ప్రతిబింబించేలా,విజయవాడ-గుంటూరు ప్రవేశ మార్గం వద్ద రూ.1.59 కోట్లతో 'మిర్చి థీమ్ తో పార్క్ ను రూపొందిస్తున్నామన్నారు. ప్రత్యేక ల్యాండ్స్కేపింగ్ మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ఐకానిక్ ల్యాండ్మార్క్ ద్వారా ఈ ఎంట్రెన్స్ పాయింట్ నగరానికే ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.ఈ అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా గుంటూరు నగరం రాబోయే రోజుల్లో పచ్చదనం,నూతన అభివృద్ధితో కూడిన 'నవ గుంటూరు'గా రూపాంతరం చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# ప్రజాసేవకు, నిరాడంబరతకు ప్రతీక నలబోలు గోవిందరాజులు



**▸▸ నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**▸▸ వినుకొండ మాజీ ఎమ్మెల్యే కీ.శే. నలబోలు గోవిందరాజులు 114వ జయంతి వేడుకలు**

**▸▸ కొండ్రముట్లలో ఘనంగా నలబోలు గోవిందరాజులు కాంస్య విగ్రహావిష్కరణ**

పల్నాడు వినుకొండ సెప్టెంబర్: 6 (మనం న్యూస్ ప్రతినిధి)ః పజాసేవకు, నిరాడంబరతకు ప్రతీక నలబోలు గోవిందరాజులు వినుకొండ మాజీ శాసనసభ్యులు, రైతుల పక్షపాతి, ప్రజల మనిషి స్వర్గీయ నలబోలు గోవిందరాజులు, 114వ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా ఈపూరు మండలం, కొండ్రముట్ల గ్రామంలో నలబోలు గోవిందరాజులు, కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరై, గోవిందరాజులు విగ్రహానికి పూలవమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ. 'నలబోలు గోవిందరాజులు అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది వారి నిరాడంబరత, ప్రజా సమస్యల పట్ల వారికున్న అంకితభావం.ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ,వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ, వారితో కలిసి భోజనం చేస్తూ క నిజమైన ప్రజల మనిషిగా వారి హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఒక నాయకుడి గొప్పతనం ఆయన పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాదు,పదవి లేకపోయినా ప్రజలు ఆయనను ఎంతగా గుర్తుపెట్టుకుంటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. వినుకొండ నియోజకవర్గ భివృద్ధికి,ఇక్కడి రైతు సోదరుల సంక్షేమానికి వారు వేసిన బలమైన పునాదులు ఈనాటికీ ఆదర్శనీయం. నేడు ఆవిష్కరించిన ఈ కాంస్య విగ్రహం కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే కాదు, ఆయన నిబద్ధతకు ప్రజా సేవకు,ఆశయాలకు ఒక దివ్య ప్రతీక.ఈ మార్గం గుండా వెళ్లే ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా నేటి యువతకు ఆయన జీవితం స్ఫూర్తినిస్తుంది.మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత.గోవిందరాజులు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన సేవలను భవిష్యత్ తరాలకు గుర్తుండేలా చేసిన కార్యక్రమ నిర్వాహకులకు, నలబోలు కుటుంబ సభ్యులకు, అభిమానులకు మరియు వినుకొండ ప్రజలకు.. ఈ సందర్భంగా ఎంపీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ,వినుకొండ ఎమ్మెల్యే ఏపీ చీఫ్ విప్ జి.వి.ఎస్.ఆర్.ఆంజనేయులు, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ ,మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి , పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర , జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున, ఇతర కూటమి నేతలు,నలబోలు కుటుంబ సభ్యులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు,అభిమానులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై తెలుగు చెఫ్ సత్తా'చెఫ్ ఆఫ్ ది ఇయర్' ఫైనలిస్టా కాంతి కిరణ్ తమ్మా!

**‘ యూకే ప్రతిష్ఠాత్మక బీఐహెచ్ స్పాట్లైట్ అవారడ్స్ - 2026 లో అరుదైన గౌరవం**

**‘ 3,000కుపైగా నామినేషన్ల నుంచి ఫైనలిస్టా ఎంపిక**

గుంటూరు, సెప్టెంబర్: 6 (మనం న్యూస్ ప్రతినిధి) గుంటూరులో జన్మించి హైదరాబాద్లో పెరిగి,ప్రస్తుతం యూకేలోని బ్రైటన్లో స్థిరపడిన ప్రముఖ తెలుగు సెలబ్రిటీ చెఫ్ కాంతి కిరణ్ తమ్మా మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యూకేలోని బ్రైటన్లో 'ది స్ప్రీస్ సర్క్యూట్ లిమిటెడ్ చెఫ్, డైరెక్టర్గా ఉన్న ఆయనను ప్రతిష్ఠాత్మక బీఐహెచ్ స్పాట్లైట్ అవారడ్స్ - 2026 లో 'చెఫ్ ఆఫ్ ది ఇయర్'' విభాగంలో ఫైనలిస్టా ఎంపిక చేశారు.యూకే హాస్పిటాలిటీ రంగంలోని ప్రతిభావంతులను గుర్తించే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుల కోసం దేశవ్యాప్తంగా 3,000కు పైగా నామినేషన్లు వచ్చాయి. వాటి నుంచి తుది జాబితాకు ఎంపికైన చెఫ్ కాంతి కిరణ్ తమ్మా.యూకేలో దక్షిణ భారత,ముఖ్యంగా తెలుగు వంటకాలు,ఆహార సంస్కృతికి అందిస్తున్న విశిష్ట సేవలకు లభించిన అరుదైన గుర్తింపుగా ఈ గౌరవాన్ని భావిస్తున్నారు.

## తెలుగు వంటకాలకు యూకేలో ప్రత్యేక గుర్తింపు

యూకే హాస్పిటాలిటీ రంగంలో జాతి,సాంస్కృతిక వైవిధ్యానికి చెందిన ప్రతిభావంతులు, వ్యాపారవేత్తలు,చెఫ్లు, రెస్టారెంట్లను గుర్తించి సత్కరించే వేదికగా బీఐహెచ్ స్పాట్లైట్ అవారడ్స్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది.ప్రతిభ, వ్యాపార నైపుణ్యం,ఆహార రంగంలో అత్యుత్తమ సేవలను గుర్తించడంతో పాటు సమగ్రత, వైవిధ్యాన్ని ప్రోత్సహించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యం.

ఇదే వేదికపై 2025లో ది స్ప్రీస్ సర్క్యూట్' కు సంస్థ 'బెస్ట్ సౌత్ ఏషియన్ రెస్టారెంట్ అవార్డు లభించింది. దక్షిణాసియా వంటకాల ప్రత్యేకతను యూకేలో పరిచయం చేసినందుకు ఈ గౌరవం దక్కింది.

## 12 దేశాల్లో తెలుగు రుచుల ప్రచారం

కాంతి కిరణ్ తమ్మా గత 12 ఏళ్లుగా చెఫ్గా,వ్యాపారవేత్తగా అంతర్జాతీయ స్థాయిలో తనదైన ముద్ర వేశారు.గెస్ట్ చెఫ్గా స్వీడన్,నెదర్లాండ్స్, స్పెయిన్,జర్మనీ,ఇటలీ, అమెరికా తదితర దేశాల్లో దక్షిణ భారత, ముఖ్యంగా తెలుగు వంటకాల రుచులను పరిచయం చేశారు.స్థానిక డిస్టిలరీతో కలిసి ఆయన రూపొందించిన 'ది స్ప్రీస్ సర్క్యూట్ జిన్' యూకేలో తొలి స్ప్రీస్డ్ జిన్గా గుర్తింపు పొందడంతో పాటు ప్రతిష్ఠాత్మక గ్రేట్ టేస్ట్ అవార్డ్ స్టార్ను కూడా అందుకుంది.ఆయనకు చెందిన పలు ఆహార సంస్థలు, రెస్టారెంట్లు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. మిచెలిన్ బిబ్తో పాటు యూకేలోని టాప్ 100 రెస్టారెంట్ల జాబితాలోనూ ఆయన వ్యాపారాలకు స్థానం లభించింది.ప్రపంచంలోని ప్రముఖ చెఫ్-లెడ్ టూర్లలో ఒకటిగా గుర్తింపు

భారతీయ చెఫ్లలో ప్రత్యేక గుర్తింపు పొందిన కాంతి తమ్మా దక్షిణ భారతదేశం, శ్రీలంకకు చెఫ్ ఆధ్వర్యంలో ఆహారం-సంస్కృతి పర్యటనలను నిర్వహిస్తున్న ఏకైక భారతీయ చెఫ్గా గుర్తింపు పొందారు. ప్రపంచ ప్రఖ్యాత ది న్యూయార్క్ టైమ్స్ కూడా ఆయన నిర్వహించే చెఫ్-లెడ్ టూర్లను ప్రపంచంలోని ఏడు అత్యుత్తమ చెఫ్-లెడ్ టూర్లలో ఒకటిగా పేర్కొంది.ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్న ది స్ప్రీస్ సర్క్యూట్ కిచెన్కు హాస్పిటాలిటీ స్పాట్లైట్ అవార్డ్లో ఉత్తమ దక్షిణాసియా వంటకాల విభాగంలో అవార్డు లభించింది. బ్రైటన్లో పలు సామాజిక, సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తూ 'ఆహార సేవా హీరో'గా కూడా కాంతి తమ్మా గుర్తింపు పొందారు.అక్టోబర్ 12న అవార్డుల ప్రకటన

బీఐహెచ్ స్పాట్లైట్ అవారడ్స్ - 2026 విజేతలను అక్టోబర్ 12, 2026న లండన్లోని క్వాగ్లినోస్లో జరిగే ప్రతిష్ఠాత్మక అవార్డుల కార్యక్రమంలో ప్రకటించనున్నారు.యూకే, ఐర్లాండ్కు చెందిన ప్రముఖ చెఫ్లు, రెస్టారెంట్ యజమానులు,హాస్పిటాలిటీ రంగ నిపుణులు,ఫుడ్ కనాయిసర్స్ సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఇప్పటికే ఐదో సంవత్సరంలోకి ప్రవేశించిన బీఐహెచ్ స్పాట్లైట్ అవారడ్స్ యూకే, ఐర్లాండ్ నుంచి 1,000 మందికిపైగా అతిథులను ఒకే వేదికపైకి తీసుకురావడంతో పాటు 60 మంది విజేతలను సత్కరించింది.హాస్పిటాలిటీ రంగంలో కొత్త తరం ప్రతిభావంతులకు అవకాశాలు కల్పిస్తూ, సమగ్రత మరియు వైవిధ్యానికి వేదికగా నిలుస్తోంది.తెలుగు నేల నుంచి అంతర్జాతీయ వేదిక వరకు.. తెలుగు వంటకాల ఘుమఘుమలను ప్రపంచానికి పరిచయం చేస్తున్న కాంతి కిరణ్ తమ్మా 'చెఫ్ ఆఫ్ ది ఇయర్' ఫైనలిస్టా నిలవడం తెలుగు వారందరికీ గర్వకారణంగా మారింది.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి: 9963980259/998510069



## అమ్మవారి ఆశీస్సులతో గుంటూరు పశ్చిమ అభివృద్ధి పథంలో ముందుకు - ఎమ్మెల్యే మాధవి



గుంటూరు పశ్చిమ సెప్టెంబర్ :6 (మనం న్యూస్ ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ వడ్డెగూడెం,19వ డివిజన్ నల్లచెరువు 4వ లైన్లో జరిగిన పోలేరమ్మ అమ్మవారి కొలుపుల మహోత్సవ కార్యక్రమాలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించే అమ్మవారి కొలుపులు ప్రజల విశ్వాసాలకు నిదర్శనమని, ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..కమిషనర్ కె.మయూర్ అశోక్



గుంటూరు నగర పాలక సంస్థ సెప్టెంబర్: 6 (మనం న్యూస్ ప్రతినిధి) సెప్టెంబర్ 7వ తేది సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నందిగామలో వైసీపీకి మరో షాక్...

- టీడీపీలోకి భారీగా చేరికలు
- మాజీ కౌన్సిలర్ షేక్ ఖాలిక్ ఆధ్వర్యంలో అనుచరులతో కలిసి టీడీపీలో చేరిక
- పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,సెప్టెంబర్ 6(మనం న్యూస్): నందిగామ పట్టణంలోని శ్రీకరం కళ్యాణ మండపంలో ఆదివారం తెలుగుదేశం పార్టీకి భారీగా చేరికలు జరిగాయి. వైసీపీ మాజీ కౌన్సిలర్ షేక్ ఖాలిక్ తన అనుచరులతో కలిసి భారీగా తరలివచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో రోజురోజుకు విశ్వాసం పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని అన్నారు. నందిగామ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి కార్యకర్తను కుటుంబ సభ్యుడిగా భావిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, షేక్ ఖాలిక్ అనుచరులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వ్యాపార ప్రగతికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు




పల్నాడు పిడుగురాళ్ల సెప్టెంబర్: 6 (మనం న్యూస్ ప్రతినిధి): పిడుగురాళ్లలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణస్వీకారం.నూతన కమిటీకి అభినందనలు తెలిపిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.దేవస్థానం నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన గుండా రామారావు కి,సెక్రటరీ కొల్లిపర నరసింహారావు కి, కోశాధికారి ఆత్మకూరి రాంబాబు కి, మరియు నూతన కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు కోసం,ధర్మకార్యాల కోసం ముందంజలో ఉంటారన్నారు. గడిచిన ఎన్నికల్లో కూడా బెదిరింపులకు లొంగకుండా బూత్లలో నిలబడి రాత్రి వరకు ఓటు హక్కు వినియోగించుకుని పల్నాడు పౌరుషాన్ని, తమ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారన్నారు.ఆర్యవైశ్య వ్యాపారవేత్తల అభివృద్ధికి, (ఎం ఎస్ ఎం ఈ) మరియు బ్యాంకింగ్ రుణాల ద్వారా వ్యాపార విస్తరణకు వీలుగా నరసరావుపేట తరహాలోనే పిడుగురాళ్లలో కూడా 'క్రెడిట్ అవుట్రీచ్',బ్యాంకర్ల సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.స్థానిక వ్యాపారులకు ఆర్థిక చేయూత లభించేలా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.నూతన కమిటీ టీమ్వర్క్తో ముందుకు సాగుతూ ఆలయ అభివృద్ధికి, సమాజ సేవా కార్యక్రమాలకు మరింత కృషి చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు,ఆర్యవైశ్య ప్రముఖులు,ఆత్మీయ అతిథులు,స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వర్షం ప్రారంభమైన వెంటనే యాక్షన్లోకి మాన్సూన్ రెస్పాన్స్ టీం

- వేగంగా నీటి నిల్వల తొలగింపు - ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు




విజయవాడ, సెప్టెంబర్,06,(మనం న్యూస్): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో వర్షాలు ప్రారంభమైన వెంటనే మాన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తమై వేగవంతమైన చర్యలు చేపట్టింది. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వర్షం కురిసిన వెంటనే ఆయా ప్రాంతాల్లో నీటి నిల్వలను తొలగిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టింది. ఆదివారం మధ్యాహ్నం నగరంలో వర్షం కురిసిన నేపథ్యంలో జోనల్ కమిషనర్లు, శాఖాధిపతులు, ఇంజినీరింగ్ మరియు పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. నీటి నిల్వలు ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి, ఎయిర్టెక్ మెషిన్లను వినియోగించి వర్షపు నీటిని వేగంగా తొలగించారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, లబ్బీపేట, బ్రిడ్జి ప్రాంతం, నిర్మల కాన్వెంట్ రోడ్, బందర్ రోడ్ తదితర ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, నీటి నిల్వలు ఎక్కువసేపు ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టారు. వర్షం తగ్గిన వెంటనే అత్యల్ప సమయంలోనే నిల్వ ఉన్న నీటిని తొలగించి ట్రాఫిక్కు, పాదచారులకు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలంలో నగరంలో నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. వర్షం ప్రారంభమైన వెంటనే స్పందించేలా మాన్సూన్ రెస్పాన్స్ టీంలను అప్రమత్తంగా ఉంచడంతో పాటు, అవసరమైన చోట్ల యంత్రాలను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.

## సెప్టెంబర్ 4, 5 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ విజయవంతం



విజయవాడ,సెప్టెంబర్, 06,(మనం న్యూస్): ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్లకు విస్తృత అవగాహన - దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4, 5 తేదీల్లో నగర పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ను ఎఈఆర్వోలు విజయవంతంగా నిర్వహించారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ డేస్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అవసరమైన సేవలు, దరఖాస్తుల విధానం, ఓటర్ల జాబితాలో పేర్ల పరిశీలన, వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా యువ ఓటర్లు, కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే అర్హత కలిగిన పౌరులు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేదా వివరాలను సరిచూసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా అధికారులు సూచనలు చేశారు. స్పెషల్ క్యాంపెయిన్ డేస్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉండి, ఓటర్ల నుంచి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడంతో పాటు అవసరమైన దరఖాస్తుల స్వీకరణ, పరిశీలనకు సంబంధించిన ప్రక్రియను చేపట్టారు. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.